సూర్య
దినపత్రిక
www.suryaa.com





ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 13 । మే । 2024 । పేజీలు : 8


## భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం

మండలంలో గంటకు పైగా భారీ వర్షం

రైతాంగం అతలాకుతలం



2 లో





# సర్వం సిద్ధం...

## నేడే ఓట్ల పండుగ

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పూర్తి అయిన ఏర్పాట్లు**

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా పకడ్బందీ చర్యలు
- కొత్త ఓటర్లను ఆకర్షించేందుకు యవ పోలింగ్ కేంద్రాలు
- ప్రతి అసెంబ్లీ సెగ్మంట్‌లో ఐదు మహిళ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగ, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాల్లో భారీ బందోబస్తు
- పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్
- పోలింగ్ సందర్భంగా 144 సెక్షన్ అమలు
- 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైన ఒకటి తప్పని సరి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 12, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇచ్చే సమయం అసన్నమైంది. లోక సభ ఎన్నికల పోలింగ్ నేడే జరగనుంది. ఓటరే రాజయ్యే ఈ రోజు ఏ అభ్యర్థిని అదరిస్తాడో చూ డాల్సింది. పార్లమెంట్ లో అడుగు పెట్టాలనుకుంటున్న అభ్యర్థుల తల రాతను ఓటర్ తేల్చే సమయమిది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిదిలో సోమవారం పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకు సంబంధించి ఆదివారం సాయంత్రానికే పోలింగ్ అధికారులు, సిబ్బందికి పూర్తి సామాగ్రిని అందించి ప్రత్యేక వాహనాల్లో పంపించారు. వారంతా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. రోజంతా ఎన్నికను సజావుగా నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ మొదలుకానుంది. అంతకు ముందే మాక్ పోలింగ్ ప్రక్రియ ను సిబ్బంది పూర్తి చేసుకోనున్నారు. భూపాలపల్లి జిల్లా తప్ప మిగిత



6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

### 144 సెక్షన్ అమలు...


పోలింగ్ సందర్భంగా 144 సెక్షన్ ను అమలు చేస్తున్నారు. తద్వారా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాతంగాఎన్నికలు జరిపేందుకు చర్యలు చేపట్టారు

---

కొత్త ఓటర్లను ఆకర్షించుటకు

## యువ పోలింగ్ కేంద్రం

వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. ప్రావిణ్య యువత నిర్వహించే పోలింగ్ స్టేషన్ సందర్శన



2 లో



8 లో

## పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి


జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిఇలా త్రిపాఠి

## కన్నాయిగూడెంలో భారీ వర్షం

-కరెంటు లేక పోలింగ్ సిబ్బంది అవస్థలు

-నేలకొరిగిన టెంట్లు

2 లో



# సర్వం సిద్ధం....



మొదటి పేజీ తరువాయి..

గ్రామాలకు కేంద్ర బలగాలను వినియోగించనున్నారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పర్యవేక్షణ చేస్తూ కంట్రోల్ రూమ్‌లకు వాటిని లింక్ చేయనున్నారు. గంటకోసారి పోలింగ్ సరళి, గొడవలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరా తీస్తుంటారు.







### వెనుకబడుతున్న పట్నం...

గత ఎన్నికల పోలింగ్ ను పరిశీలిస్తే పట్టణ వాసులకన్నా గ్రామీణ ఓటర్లే చైతన్యవంతంగా ఓటు వేసినట్లు స్పష్ట మవుతుంది. విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు అధికంగా ఉండే పట్టణ ప్రాంతాల్లోనే పోలింగ్ శాతం తక్కువగా ఉండటం గమనర్హం. పట్టణా ల్లోనూ పేద, మధ్య తరగతి కుటుంబాలు పూర్తి స్థాయిలో ఓటు హక్కును వినియో




గించుకున్నట్లు తెలుతుంది. అక్షరాస్యత ఎక్కువగా ఉండే ఎగువ మధ్య తరగతి , ఉన్నత వర్గాల ఓటర్లే ఓటు హక్కును ఎక్కువగా వినియోగించుకోవడానికి ముందుకు రాలేదన్న విషయం విస్మయం కలిగిస్తోందని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు. అధికారులు ఈసారి కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ విస్తృతంగా ప్రచారం చేశారు.

### వంద శాతం లక్ష్యంతో...

స్మార్ట్ ఫోన్ల యుగంగా పేరున్న ఈ కాలపు ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ నమోదు కావాలి. ఈ నేపథ్యంలో అధికారులు వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాల్లో స్వీప్ ద్వారా అవగాహన సదస్సులు , ర్యాలీలు, 5 కె రన్లు తదితర చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించారు.

## భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం



గణపురం మే 12 మేజర్ న్యూస్ సూర్య: ఆదివారం కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా నేలవాలయి. గత మంగళవారం కురిసిన వర్షాలతో వరి పంటలకు ఒక మూస్తారు నష్టం వాటిలినప్పటికీ ఆదివారం రాత్రి గంటకు పైగా కురిసిన భారీ వర్షంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ముఖ్యంగా వరి పంటలకు భారీ నష్టం వాటిల్లింది ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారంభమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఊపందుకొనున్నాయి. ప్రస్తుతం వరి పంటలు రైతులకు చేతికందే దశలో ఉండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. దీంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త ఓటర్లను ఆకర్షించుటకు యువ పోలింగ్ కేంద్రం

వరంగల్ ,12 మే , మేజర్ న్యూస్: కొత్త ఓటర్లను ఆకర్షించుటకు యువ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. ప్రావిణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి లోని వరంగల్ (తూర్పు)అసెంబ్లీ నియోజక వర్గ పరిధి లో సి కే ఎం కళాశాల లో పూర్తి గా యువత చే నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు నియోజక వర్గ పరిధి లో ప్రత్యేకం గా యువత తో పాటు మహిళలచే దివ్యాంగుల చే ప్రత్యే కం గా నిర్వహించబడే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సి కే ఎం కళాశాల లో పూర్తి గా యువత చే నిర్వహించేలా పోలింగ్ కేంద్రం నిర్వహించబడుతుందని, ఇందులో పూల ప్రవేశం ద్వారా ఫ్లెక్సీతో ఓటర్లకు స్వాగతం పలికే బ్యానర్ సెల్ఫీ పాయింట్ తో పాటు ప్రవేశ ద్వారం నుండి పోలింగ్ స్టేషన్ వరకు గ్రీన్ కార్పెట్ల ఏర్పాటు, బెలూన్లతో పోలింగ్ స్టేషన్ అలంకరణ, సంకేతాల బోర్డుల ఏర్పాటు తో పాటు రోజ్ ఫ్లవర్స్ టేబుల్స్ బట్ట తో పూర్తిగా కప్పబడి ఉంటాయని చెప్పారు. పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ తో పాటు వారికి వాష్ రూమ్స్ ల సదుపాయం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీనికి తోడుగా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు



అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యంగా పోలింగ్ కేంద్రం, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఒక యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా సీపీ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డి ఆర్ డి డి పి ఆర్ ఓ అయుబ్ అలీ, డిఆర్డీఓ కౌసల్య, డి ఈ రవికుమార్ పాల్గొన్నారు.

# మహిళా రైతులకు ఘన జీవామృతం,కాషాయల, శిక్షణ

### సేంద్రియ ఎరువులు వాడడం వలన భూమిని కాపాడుకోవచ్చు

### సొసైటీ డైరెక్టర్ సాక్రుభాయి

ఇనుగుర్తి మే 12 మేజర్ న్యూస్ ( సూర్య): మండలం కేంద్రంలో ఆదివారం రోజున జీవన్ ఆదార్ సొసైటీ ఆధ్వర్యంలోని విరారెడ్డి పల్లి మరియు అయ్యగారిపల్లి గ్రామాలలో ఇనుగుర్తి మండలం లోని మహిళ రైతులతో ఘన జీవామృతం తయారు చేయడం జరిగింది. సొసైటీ డైరెక్టర్ సాక్రుబాయి





మాట్లాడుతూ..ఘన జీవ పదార్థంలో కావలసినవి పశువుల పేడ, గోమూత్రం,శెనగపిండి, బెల్లం, కొంచెం పుట్ట మట్టి ఇది గోమూత్రంతో కలిపి పిడకడు వేయాలి పిడకలు నిడలో వేసిన తర్వాత బస్తాలో పెట్టి దాని పొడి చేసుకొని ఇదే పొడిని మన పంటలలో వేయడానికి తక్కువ ఖర్చుతో తయారుచేసి ఫర్టిలైజర్ ని వాడకుండా సేంద్రియ ఎరువులు వాడడం వల్ల భూమిని నాశనం చేయకుండా భూమిని కాపాడుతూ మన ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని ఉద్దేశంతో ఘనజీవామృతం, కషాయాల శిక్షణ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.మహిళ రైతులు దీన్ని వారు తయారు చేసినది ఇంకా కంటిన్యూగా తయారు చేస్తూవారు పండించే పంటలకు చిరు ధాన్యాలు వేస్తున్నారు. కాబట్టి వాటిలో మేము వేస్తాము అని సంతోషాన్ని వ్యక్తపరిచారు. పద్మ,కాంతమ్మ, కల్పన, నిర్మల ,జ్యోతి తదితర మహిళ రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తండ్రి మృతి...!

### అనాధలుగా మారిన భార్య, పిల్లలు... దాతల కోసం ఎదురుచూపు

### మనసున్న మహా రాజులు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకోలు



చెన్నారావుపేట మే 12 (సూర్య మేజర్ న్యూస్): కుటుంబానికి పెద్ద దిక్కు అయిన తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అంగవైకల్యం ఉన్న కన్న కూతురు, కుమారుడు, కట్టుకున్న భార్య అనాధలుగా మిగిలారు. దయార్థ హృదయులు, దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు రవి (41) ఆర్థిక భారం వల్ల ఉపాధి నిమిత్తం వరంగల్ కు వలస వెళ్లి వాచ్ మెన్ గా పనిచేస్తూ అనారోగ్యానికి గురై ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 2వ తేదీన మరణించాడు. కడు పేదరిక కుటుంబానికి చెందిన అతనికి పదవ తరగతి చదివే కుమారుడు యోగి, అంగవైకల్యం ఉన్న కూతురు కమ్లి, భార్య రజిత లు ఉన్నారు. వీరికి ఇంటి స్థలం తప్ప ఉండడానికి ఇల్లు, వ్యవసాయ భూమి కూడా లేదు. కడు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న కుటుంబంలో కుటుంబ పెద్ద దిక్కు చనిపోవడంతో ఈ కుటుంబం వీధిన పడింది. మనసున్న మహారాజులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఫోన్ పే ద్వారా సహాయం చేయాల్సిన వారు 7337599774, 9704359774 ఈ నెంబర్లకు చేయాలని కోరుతున్నారు.



## లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్ కు హాజరవ్వాలి**

**- అదనపు కలెక్టర్ డేవిడ్**

**- డోర్నకల్ సెగ్మెంట్ ఎన్నికల సమాగ్రి పంపిణీ**

మరిపెడ, మే 12,మేజర్ న్యూస్(సూర్య):లోక్ సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు ప్రశాంతంగా ఓటింగ్ లో పాల్గొని ఓటును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డేవిడ్ కోరారు.ఆదివారం డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ సామాగ్రిని బూత్,రూట్ అధికారులకు ఎలాట్ చేయటం జరిగింది.డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 1264 పోలింగ్ సిబ్బందిని కేటాయించగా ,అందులో పీవోలు 316, ఏపీఓ 316, ఓపీఓలు 412 ఉన్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, సమస్యాత్మకమైన 19 కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయా కేంద్రాల్లో బయట కూడా వెబ్ కాస్టింగ్ పెట్టడం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోలింగ్ ముగిశాక టీఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో సామాగ్రి తిరిగి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విధిగా ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట డోర్నకల్ ఎన్నికల అధికారి,ఆర్డీవో నర్సింహా రావు, మరిపెడ తహసీల్దార్ సైదులు,ఆర్ఐ నంద ఉన్నారు.

## శివుడి మరో అవతారం ఆదిశంకరాచార్యులు



గీసుగొండ మే12 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి వేడుకలను ఆలయ అర్చకులు జాగర్ల పూడి అయ్యప్ప శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అయ్యప్ప శర్మ మాట్లాడుతూ శివుడి మరో అవతారమే ఆదిశంకరాచార్యులని, జగద్గురు ఆదిశంకరాచార్యులు హిందుత్వాన్ని చాటి చెప్పేందుకు దేశమంతా పర్యటించారని అన్నారు. శంకరాచార్యులు ఐదు సంవత్సరాల వయసు లోనే ఉపనయనం, సంస్కారం, 8సంవత్సరాల వయసులో 4వేదాలు ,సంపూర్ణ అధ్యయనం నేర్చుకున్నడని అన్నారు. సర్వవిద్యలు కలవాడు ఆదిశంకరులని ,12 సంవత్సరాల వయసు లో సర్వశాస్త్రములు నేర్చు కున్నడని తెలిపారు.32సంవత్సరంలో భారతదేశంలో అద్వైత సిద్ధాంతాలు స్థాపన చేసి,4 దిక్కులు మఠాలు స్థాపించిలు ఎన్నో గ్రంథాలను రాసారని అన్నారు. శాంతి స్వరూపులైన ఆది శంకరాచార్యులు యొక్క బోధనలు పొందితే శాంతి సౌభాగ్యాలు కలుగుతాయని అర్చకులు అయ్యప్ప తెలిపారు.

## ఆర్థిక సహాయం అంధించిన బాలకిశోర్ రెడ్డి



గీసుగొండ మే12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన చాపర్తి అశోక్ కుమారుడు చాపర్తి యశ్వంత్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతిని కుటుంబ సభ్యులకు 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని నాయకులు అల్లం మర్రెడ్డి , కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో అందచేశారు.కార్యక్రమంలో కందికొండ రాజు,గాడుదుల బొందాలు,కునమల్ల అనిల్,మేకల రాజ్ కుమార్, మాదాసి రాంబాబు, మర్రి క్రాంతి, చాపర్తి రాజు, చాపర్తి నాగరాజు, మూగల సూరయ్య, చాపర్తి చేరాలు,రాజీవ్ ,ఉదయ్ శంకర్ తదిరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



గీసుగొండ మే12 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు నాంపల్లి సారంగపాణి ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.తొందరపడి అనాలోచితంగా పార్టీ మారవద్దని అన్నారు.పార్టీలో చేరిన వారిలో పులి శంకర్,పులి రవి,పులి అనిల్,చిలుపురి రవి,పులి రాజు,పులి బిక్షపతి,పాసుల రాజులతో పాటు 20 మందికి పైగా చేరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ




పర్వతగిరి (మే 12) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో బత్తిని వెంకటయ్య( 93) మృతి చెందగా ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చారు. మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ ఆడహక్ కమిటీ చైర్మన్ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో..గివ్వేనా ?

గీసుగొండమే12 మేజర్ న్యూస్ సూర్య : నేడు జరగనున్న ఎంపీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లు గివ్వేనా అంటూ చర్చించుకుంటున్నారు.గత ఎన్నికల్లో బాగా ఇచ్చారు. ఇప్పుడు అందులో సగం కూడా ఇవ్వట్లేదు అంటూ ఇరుగు పొరుగు మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తుంది.కొన్ని చోట్ల అసలు ఎం ఇవ్వలేదు అని, గివిటికి ఎండలో నిలబడి ఏం వెయ్యాలి , కూలీకి పోతే ఇంకా ఎక్కువ వస్తాయి అని మరికొందరు అనుకుంటున్నట్లు తెలుస్తుంది.ఎంపీ ఎన్నికల్లో ఎంతో కొంత వస్తాయనుకుంటే గింత ఘోరమా అని కొందరు ముక్కున వేలు ఏసుకుంటున్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భారీ భద్రత కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్




కన్నాయిగూడెం ,మే 12(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని 11 గ్రామపంచాయతీల పరిధిలోని 14 పోలింగ్ కేంద్రాల పరిధిలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున వలన 4గురు కంటే ఎక్కువ మంది తిరగొద్దని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసినందున అన్ని గ్రామాలలో అదనపు పోలీస్ బలగాలనునియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు..మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.మండలం 48 గంటల పాటు వైన్స్ షాపులు మూసివేయాలని పోలీస్ అధికారుల ఆదేశాలు దిక్కరించిన ఎక్కడ పిర్యాదులందినా ఎన్నికల నిబంధన మేరకు కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



పర్వతగిరి (మే 12) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని ఏబీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చాంప్లాతండాలో ఆదివారం విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. చాంప్లా తండాకు చెందిన గుగులోత్ రవీందర్ తన పాడి గేదెను మేత కోసం వదిలాడు. కాగా విద్యుత్ వైరు కిందికి వేలాడుతున్న క్రమంలో గేదె అటు వైపు మేత మేస్తుండగా వైరు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడిక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు రవీందర్ తెలిపారు . మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ. 60,000 ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

## సిపిఐ సీనియర్ నాయకులు బత్తిని వెంకటయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



పర్వతగిరి (మే 12) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ లో సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బత్తిని వెంకటయ్య శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సం తాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియజేశారు. కామ్రేడ్ వెంకటయ్య వర్ధన్నపేట నియోజకవర్గంలో పలు గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణం కోసం కృషిచేసి పేద ప్రజల సమస్యలపై సాగు భూముల కోసం ఇండ్ల స్థలాల కోసం న్యాయమైన కూలి రేట్ల కోసం సాంఘిక సమానత్వం కోసం జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నారు. పేద ప్రజలకు వారు చేసిన సేవలు మరువరానివన్నారు.నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను ముందు తీసుకుపోవడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

## వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

స్టేషన్ ఘనపూర్,మే 12,మేజర్ న్యూస్(సూర్య): వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో జరిగింది. సీఐ ముస్క రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన గోనెల రాజన్న అలియాస్ రమేష్ 52 సంవత్సరాలు.వ్యవసాయ పని నిమిత్తం ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన స్వంత మహీంద్రా స్కూటీపై ఘనపూర్ నుంచి హన్మకొండ దారి





వైపు వెళ్తున్నాడు.వజ్ర డాబా వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో టీజీ 24 టీఆర్ 2957 టాటా నెక్సన్ కారును నడుపుతున్న డ్రైవర్ అజాగ్రత్తగా కారును నడుపుతూ స్కూటీని ఢీకొట్టాడు.ఈ సంఘటనలో రాజన్న కు తలకు బలమైన గాయలయ్యి ఆకక్కడిక్కడే మృతి చెందాడు.మృతుని భార్య రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచనామా జరిపి పోస్టు మార్టం కొరకు మృతదేహాన్ని జనగామా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.అదేవిధంగా కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అలాగే మండలంలో చాగల్లు గ్రామంలోని చెరుకు వెంకటలక్ష్మి ఇదే రోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో ఐసీఐసీఐ బ్యాంకు వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో జనగామ నుంచి హన్మకొండకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది.ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన వెంకటలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.మృతురాలి కొడుకు చెరుకు నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి

### మహబూబాబాద్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎన్నికల సామాగ్రిని తీసుకొని బయలుదేరుతున్న సిబ్బంది

మహబూబాబాద్, టౌన్, మే12, మేజర్ న్యూస్ (సూర్య): పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది మహబూబాబాద్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ డిస్ట్రిబ్యూషన్





సెంటర్ కు చేరుకొని సామగ్రిని తీసుకుంటున్నారు. పోలింగ్ సమయాల్లో చేపట్టాల్సిన విధివిధానాల గురించి అధికారులు వారికి సూచనలు చేశారు. సెక్టార్ల వారీగా సిబ్బందికి పోలింగ్ కేంద్రాల విధులు అప్పగించారు. వీరంతా ఈవీఎంలు, ఇతర సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్నారు.

## బొట్ల చక్రపాణి కుటుంబాన్ని పరామర్శించిన పోతినేని సుదర్శన్ రావు

హనుమకొండ, మే12 (మేజర్ న్యూస్): ఈనెల 3న వడదెబ్బతో మరణించిన సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి తండ్రి గారైన బొట్ల పోశాలు వడ దెబ్బతో మృతి చెందగా వారిని వారి కుటుంబాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలుతో కలిసి పోషాలు చిత్రపటాన్నికీ పూల మాల వేసి నివాళి లు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ పోషాలు ఎంతో కష్టపడి వారి ముగ్గురు కుమారులను ఉన్నత చదువులు చదివించారని, వారి రెండవ కుమారుడు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన వారికి పోశాలు కుటుంబం అండగా ఉందని అన్నారు. పోషాలు మరణం వారి కుటుంబానికి తీవ్ర లోటని అయన అన్నారు. వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ వైపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశార పోపోషాలు కుమారులు బోట్ల. కుమారస్వామి,సిపిఎం హనమకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి , బోట్ల. రంజిత్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ

**పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి**

**శాంతియుత,స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలి**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



మహబూబాబాద్, టౌన్, మే12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల నందు గల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆదివారం నాడు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు ఖ లో వెళ్ళేటట్లు చూసుకోవాలని, ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలనీ పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు మండే వస్తువులు (అగ్గి పెట్టె,లైటర్...) లాంటి నిషేధించిన వస్తువులను ఎవరు కూడా పోలింగ్ బూత్ లోనికి తీసుకొని రాకుండా చూడాలని అన్నారు. పోలింగ్ సాయంత్రము 06:00 గంటల వరకు ఉంటుందని ఆ తరువాత ఎవరు వచ్చిన లోపలికి పంపకూడదని, ఒక వేళ అప్పటికే ఖ లో ఉంటె వారికి పోలింగ్ అధికారి టోకెన్స్ ఇవ్వడం జరుగుతుందని వారిని మాత్రమే ఒక్కరికీ ఓటింగ్ కు పంపాలని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అందుకు సంబంధిత అధికారుల అందరి ఫోన్ నంబర్లను ఫీడ్ చేసుకోవాలని సూచించారు. ఒక్కొక అసెంబ్లి నియోజక వర్గం నకు పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడ సమచారం అందించాలని ఆదేశించారు.

శాంతియుత మరియు స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని అదేవిధంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.






# భూదేవికి ఉన్నంత ఓర్పు మన తల్లికి

మహబూబాబాద్, టౌన్, మే12, మేజర్ న్యూస్ (సూర్య): అమ్మ త్యాగానికి ప్రతీకగా కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలను మహబూబాబాద్ పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. అమ్మ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని అమ్మ అందించే ప్రేమకు వెలకట్టలేనిదని విద్యుత్ శాఖ డీఈ బి. సునీత దేవి, మానుకోట వాకర్స్ కాఫీ క్లబ్ మహిళా విభాగం సభ్యురాలు బానోతు శారద వీరన్న అన్నారు. ఆదివారం నాడు వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మాతృ మూర్తులైన మహిళా వాకర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన సునీత దేవి, శారద వీరన్నలు మాట్లాడుతూ భూదేవికి ఉన్న ఓర్పు అమ్మలకు ఉంటుందని వివరించారు. తాను మరణయాతను అనుభవిస్తూనే బిడ్డకు జన్మనిస్తుందన్నారు. తన కడుపులో నవమాసాలు మోసి ప్రపంచానికి మనలను పరిచయం చేసేదే అమ్మ అని అన్నారు. ఆమే త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఆడపిల్లలపై ఎలాంటి వివక్షత చూపకుండా వారి పురోభివృద్ధికి మనమంతా పాటుపడాలని పిలుపునిచ్చారు. చౌడవరపు సువర్ణ మాతృమూర్తులను కీర్తిస్తూ చదివిన కవిత ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న మాతృమూర్తి భోనగిరి సీతారత్నం గారిని కూడా సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో సన్మానం పొందిన వారిలో వంగ జమున, పమ్మి ఆశ, వి. వసంత, ఆర్. నిర్మల, నల్సాని రమాదేవి, గుడిపూడి నిర్మల, కటకం మాధవి, సోమ సుమస్వప్న, ఉల్లోజు కవిత, నరెడ్ల ఉమాదేవి, పరకాల లక్ష్మి, వాకర్స్ కాఫీ క్లబ్ బాధ్యులు చౌడవరపు సుధాకర్, డాక్టర్ బానేత్ వీరన్న, వంగ రామన్న, భోనగిరి గంగాధర్ నాథ్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, బవిరిశెట్టి నాగేశ్వరరావు, చిదిరాల శరత్ కుమార్,మాలె హేమచందర్, కొల్లూరి రవికుమార్, ఆకుల శ్రీకాంత్, ఆరీఫ్, నరెడ్ల రమేష్ లతోపాటు ఉషోదయ వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## పోలింగ్ శాతం పెంచేందుకు వినూత్నంగా ఓటింగ్‌కు ఆహ్వాన పత్రిక




పరకాల రూరల్ మే 12 మేజర్ న్యూస్: పార్లమెంటు పోలింగ్ శాతం పెంచేందుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వినూత్నంగా ఆహ్వాన పత్రికలు ముద్రించి పంపిణీ చేయగా. ఆదివారం పరకాల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల మండలంలో ఓటింగ్ శాతం పెరిగేందుకుగాను ఆహ్వాన పత్రికలు వినూత్నంగా వాట్సాప్ గ్రూప్ లలో పరిచయస్తుల కు పంపుతూ ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. . ఈ సందర్భంగా ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పార్లమెంటు ఎన్నికల్లో పరకాల మండలంలోని అన్ని గ్రామాలలో ఓటింగ్ శాతం పెంచాలని అన్నారు. ఓటర్లకు అవగాహన కలగాలని జిల్లా కలెక్టర్ ఓటర్ ఆహ్వాన పత్రిక ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

## ఆర్ కృష్ణయ్య పై దాడి దుర్మార్గం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్



హన్మకొండ, మే12 (మేజర్ న్యూస్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య రాయితో దాడి దుర్మార్గమని, బీసీలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం హనుమకొండ లో ఆయన మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య ఆంధ్రాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం లో గురువారం ప్రచారం చేస్తుండగా గుర్తుతెలియని దుండగుడు ఆయనపై రాయితో దాడి చేసిన ఘటనలో ఆయన వీపు పై గాయమైందని తెలిపారు. తక్షణమే పోలీసులు నిందితుని గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావతకు కాకుండా పోలీస్ అధికారులను రవి కృష్ణ గౌడ్ కోరారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద హెల్త్ సెంటర్లు

### డీఎంహెచ్వో కళావతి బాయి




మరిపెడ, మే 12,మేజర్ న్యూస్(సూర్య):లోక్ సభ ఎన్నికలు నేడు జరుగనున్న నేపథ్యంలో ప్రతొ పోలింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మహబూబాబాద్ డీఎంహెచ్వో డా.కళావతి బాయి తెలిపారు. ఆదివారం ఆమె మరిపెడలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సోమవారం జరిగే ఎలక్షన్స్ లో జిల్లా లో ప్రతి గ్రామం లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యశిబిరలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, ఏఎన్ ఎం శ్రీదేవి, ఆశాలు శారదా, శ్రీజ పాల్గొన్నారు.

## గ్రామాలలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

### పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్




పరకాల రూరల్ మే 12 మేజర్ న్యూస్: పరకాల మరియు నడి కూడ మండలాల్లోని 24 గ్రామాలలో ఎన్నికల అధికారులు పోలింగ్ కు సర్వం సిద్ధం చేయడం జరిగింది. ఓటర్లు ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకునేందుకు గ్రామాలకు ఎన్నికల సామాగ్రి ఈవీఎం లతో ఎన్నికల అధికారులు పోలీస్ వారి భారీ బందోబస్తు తో గ్రామాలకు తరలించడం జరిగింది. గ్రామాలలో పోలింగ్ బూత్లను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అని తెలిపారు. గ్రామాలలో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఎన్నికల అధికారులను ఇబ్బందులకు గురి చేయకూడదని తెలియజేశారు. ఓటర్లకు పోలింగ్ బూత్ ల వద్ద అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. గ్రామాలకు చేరుకున్న ఎన్నికల అధికారులను గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఎమ్మార్వో ఏవి భాస్కర్ మరియు ఎన్నికల అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .

# పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

స్టేషన్ ఘనపూర్, మే 12,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ ఘనపూర్ సెగ్మెంటులోని 295 పోలింగ్ కేంద్రాలకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంనుంచి ఆర్డివో డిఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఎన్నికల సిబ్బందిని ఎన్నికల సామాగ్రితో పోలింగు కేంద్రాలకు ఆదివారం తరలించారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి భోజనం వసతి ,కౌంటర్ల ఏర్పాటు వైద్య సదుపాయాలు కల్పించిన విధానం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఓటరుకు అవగాహన కల్పించడానికి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారని ఆర్డీవోను అడుగగా స్వీప్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని ఆర్డివో కలెక్టర్ కు వివరించారు.ఓటరు ఐడి కార్డు లేనివారికి ఎన్నికల సంఘం పేర్కొన్న 12 రకాల ఐడి కార్డులలో ఏ ఒక్క కార్డును చూపించిగానిఅలాగే ఆన్ లైన్లో ఓటరు యాప్ ద్వారా ఓటరు సమాచార స్లిప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఓటు హక్కును





వినియోగించు కోవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సెగ్మెంటులోని సమగ్ర స్వరూపం స్టేషన్ ఘనపూర్ సెగ్మెంటులోని సమగ్ర స్వరూపాన్ని ఆర్డీవో డిఎస్ వెంకన్న వివరించారు.సెగ్మెంటులో మొత్తం పోలింగ్ కేంద్రాలు295, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు33 ఉన్నాయని తెలిపారు. సెగ్మెంట్ పరిధిలోని మొత్తం మండలాలు 9 కాగా మొత్తం ఓటర్లు 254110.అందులోపురుషుల సంఖ్య125210, స్త్రీల సంఖ్య 128898, ఇతరులు 2. సెక్టర్ /రూట్లు 35 నియమించబడ్డ సెక్టార్/ రూట్ ఆఫీసర్లు 1340.పోలింగ్ కోసం నియమించబడ్డ సిబ్బంది సంఖ్య పీవో లు 335,ఏపీవోలు 335,ఒపీవోలు 670,మైక్రో అబ్జర్వర్లు33బూత్ లెవెల్ ఆఫీసర్లు 295 మందిబూతు లెవల్ సూపర్వైజర్లు 29 మంది. పోలింగ్ కోసం కేటాయించిన ఈవీఎంలు సీయు 335,బీయ 1005,వివిప్యాట్ లు 335. వాహనాల సంఖ్య బస్సులు 80, కార్లు 40,ఆటోలు154,వీల్ చైర్స్154,వాలంటీర్లు 154 మంది. పోస్టల్ బ్యాలెట్ ను వినియోగిచుకున్నఉద్యోగుల సంఖ్య 733, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వృద్ధుల, దివ్యాంగుల సంఖ్య 252 అని ఆర్డవో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల తహసిల్దార్లు డీటీ లు విజయ్ కుమార్,ఎన్నికల డీటీ రాజేష్ కుమార్,ఆర్ ఐ లు అర్జున్,రవీందర్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



### అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట నిఘా

### మానుకోట ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్

మరిపెడ, మే 12,మేజర్ న్యూస్(సూర్య): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పోలిసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. ఆదివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సెయింట్ ఆగస్టేయిన్ పాఠశాలలోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. అనంతరం ఆయా కేంద్రాలకు సిబ్బందిని ఎలాట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు లో వెళ్ళేటట్లు చూసుకోవాలని , ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలనీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మండే వస్తువులు (అగ్గి పెట్టె,లైటర్...) లాంటి నిషేధించిన వస్తువులను ఎవరు కూడా పోలింగ్ బూత్ లోనికి తీసుకొని రాకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ సాయంత్రం 06:00 గంటల వరకు ఉంటుందని ఆ తరువాత ఎవరు వచ్చిన లోపలికి పంపకూడదు అని, ఒక వేళ అప్పటికే క్యూ లో ఉంటె వారికి పోలింగ్ అధికారి టోకెన్స్ ఇవ్వడం జరుగుతుందని వారిని మాత్రమే ఒక్కరికీ ఓటింగ్ కు పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఒక్కొక అసెంబ్లి నియోజక వర్గం నకు పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడ సమచారం అందించాలని ఆదేశించారు. శాంతియుత స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని అదేవిధంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రుర్ డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం నాయక్, మరిపెడ ఎస్ హెచ్ వో షేక్ తాహెర్ బాబా,ఎస్ఐ లు గండ్ర సంతోష్,విజయ్ రామ్, ఝాన్సి,సిబ్బంది ఉన్నారు.

# శ్వేతార్కాలో ఘనంగా జరిగిన పుత్రకామేష్టి యాగం



హనుమకొండ, మే12 (మేజర్ న్యూస్): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క గణపతి స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా జరిగిన పుత్రకామేష్టి యాగాన్ని నిర్వహించారు. ఈ యాగంలో సుమారు వందమందికి పైగా భక్తులు పాల్గొన్నారు. చెన్నూరు, కరీంనగర్, నల్గొండ, బద్వేల్, హైదరాబాద్, హనుమకొండ ,వరంగల్, జనగామ, సూర్యాపేట, భద్రాచలం, ఛత్తీస్గఢ్ వంటి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్వేతార్కగణపతి స్వామివారి అనుగ్రహంతో సంతాన ప్రాప్తికై ఈ యాగాన్ని ఆలయ నిర్వహకులు వేధోక్తంగా నిర్వహించారు. యాగంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని భక్తులు తెలిపారు. దేవాలయ వైదిక నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ఎంతో వైశిష్ఠం కలిగిన ఈ పుత్ర కామేష్టి యాగంలో పాల్గొన్న భక్తులకు తప్పనిసరిగా సంతాన ప్రాప్తి కలుగుతుందని, శ్వేతార్క మూలగణపతి స్వామివారి సంపూర్ణ అనుగ్రహం వల్ల ఈ హోమంలో సంతాన ప్రాప్తికై విశేష మూల మంత్రాలతో హోమాగ్నిలోనే పాయసం, అన్నాన్ని వండి దాని స్వీకరించడం వల్ల అందరికీ ఆరోగ్యమైన సంతాన ప్రాప్తి కలగాలనే సంకల్పంతో ఉన్న సంతానం మంచి వృద్ధి లోకి వస్తారని ఈ యాగాన్ని శ్వేతార్కగణపతిస్వామివారి పుట్టినరోజు వసంతోత్సవాల్లో జరిగినట్లు తెలిపారు. అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలుపుతూ ప్రతి సంవత్సరం శ్వేతార్క గణపతి స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ఎన్నో విశేష కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో ఈ సంవత్సరం విశేషించి పుత్రకామేష్టి యాగాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ భవనంలో మహా అన్నదానం నిర్వహించారు.





## భారీ పోలీసు భద్రత మధ్య ఈవిఎంల తరలింపు

### ఓటే మీ ఆయుధం - ధైర్యంగా ఓటేయండి

### జిల్లా ఎస్ పి డా. శబరిష్

### ఎన్నికలకు జిల్లా పోలీసుల పకడ్బందీ చర్యలు

### మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై

### జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి

ములుగు, సూర్యప్రతినిధి మే 12 (మేజర్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ భద్రత మధ్య తరలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ పోలీస్ అధికారులు, సిబ్బంది అందరికీ భద్రత పరంగా సూచనలు అందించడం జరిగినది. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక్కో పోలీస్ అధికారిని నియమిస్తూ పంపిణీ కేంద్రం నుండి ఈవీఎంలకు రక్షణగా పంపడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతియుతంగా జరిగేలా భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అధికారి ఉంటారని ఏటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించే లాగున పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియమించడం జరిగినదని సెక్టార్ ఇన్చార్జిలనే కాకుండా ఒక్కో ప్రాంతానికి డీఎస్పీ స్థాయి అధికారులను నియమించినట్లు తెలియజేశారు. అలాగే మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మ్డ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసుల ద్వారా భారీ భద్రత విధించామని ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని ఎవరికి భయపడకుండా ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పొట్ల వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ



గణపురం మే 12 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కర్కపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ లఫోరం అధ్యక్షులు పొట్ల నగేష్ తండ్రి ఓట్ల వెంకన్న ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఆయా పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి...!



### 40 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

### పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

### అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణి కుమార్

### పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్




చెన్నారావుపేట మే 12 (సూర్య మేజర్ న్యూస్): నేడు సోమవారం జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెన్నారావుపేట అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఫణి కుమార్ ఆదివారం తెలిపారు. చెన్నారావుపేట మండలంలో మొత్తం 40 పోలింగ్ బూత్ లను గ్రామాలలోని గ్రామపంచాయతీ, పాఠశాల భవనాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ బూత్ లో నలుగురు చొప్పున ఎన్నికల సిబ్బందిని నియమించామన్నారు. అలాగే వృద్ధులకు, వికలాంగులకు, ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్నవారికి వీల్ చైర్స్ ద్వారా ఓటు వేసే సౌకర్యాలను, సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ఆదివారం మధ్యాహ్నం వరకే ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారని ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. చెన్నారావుపేట మండలంలో మొత్తం 31 వేల 612 మంది ఓటర్లు ఉన్నారని ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఎన్నికల సిబ్బందికి అన్ని విధాలుగా సహకరించాలని ఆయన కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పటిష్ట పోలీస్ బందోబస్తును పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసినట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు, అల్లర్లు సృష్టిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

# పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారినిఇలా త్రిపాఠి

వాహనాలకు జీపీఎస్ అనుసంధానం

ములుగు అసెంబ్లి సెగ్మెంట్లో 307 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన






ములుగు సూర్యప్రతినిధి మే 12 (మేజర్ న్యూస్): లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారినిఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న పార్లమెంట్ ఎన్నికలు ములుగు అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ లను సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా ఇక్కడ తత్కలింగా ఎర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముకు తరలించాలని అనంతరం అన్ని సెక్టార్ల నుండి ఈవిఎం లు చేరుకున్న తదుపరి మహబూబాబాద్ జిల్లా కు తరలించ బడునని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్,ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, ఆర్డిఓ కే.సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, సంభందితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ ఆస్పత్రిలో మదర్స్ డే వేడుకలు

చిట్యాల, మే 12 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో ఆదివారం మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ నర్స్ ల దినోత్సవ సందర్భంగా సామాజిక ఆరోగ్యం కేంద్రంలో కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ మదర్ థేరిసాను ఆదర్శంగా తీసుకొని సేవా భావంతో ప్రజలకి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించి వారి మన్ననలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు నీరజ రాణి, స్టాప్ నర్సు లు స్వప్న, అనిత, కవిత, శ్వేత, సంధ్య, సునీత ఎఎన్ఎం లు మీనాక్షి, కోమలదేవి, సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ నూతి మహేందర్, చంద్రశేఖర్, పుల్ల సతీష్ కుమార్ రాయిని, శ్రీకాంత్, ఉప్పల కిరణ్, కుమార్, రాజేందర్ వనిత, రాధ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో భారీ వర్షం




కన్నాయిగూడెం, మే 12(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం సాయంత్రం సమయంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల కోసం సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు సాయంత్రం 6గంటల వరకు చేరుకున్నారు. భారీ వర్షం కారణంగా పోలింగ్ కేంద్రాల్లో కరెంటు లేక చిమ్మ చీకటిలో ఎన్నికల సిబ్బంది ఇబ్బంది పడ్డారు.మండల ఎలక్షన్ అధికారులు కనీసం పోలింగ్కేంద్రాల్లో ఛార్జింగ్ లైట్స్, జనరేటర్ ఏర్పాటు చేయకపోవడం కొసమెరుపు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన టెంట్లు భారీ గాలి వానకి కూలి పోవడం జరిగింది. దీంతో ఆయా గ్రామపంచాయతీ సిబ్బంది చేసేది ఏమి లేక సోమవారం ఉదయం టెంట్లు వేసుకుందాంలే అని వదిలివేయడం జరిగింది. కన్నాయిగూడెం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం వర్షం కారణంగా విద్యుత్ కి అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకోవాల్సిన అధికార యంత్రాంగం ఎన్నికల నిధులను ఖర్చు చేయకుండా వృధా చేయడం జరిగిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

